
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 30 | 02-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar


# పింఛన్ల పండుగ

**విజయనగరం జిల్లాలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

లబ్ధిదారులకు ఒక రోజు ముందే వచ్చిన దసరా

**మధ్యాహ్నానికి రాష్ట్రవ్యాప్తంగా 88.67% పంపిణీ**

రాష్ట్రంలో పింఛన్ దారులకు ఒక రోజు ముందే దసరా పండగ వచ్చింది. ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కోలాహలంగా సాగుతోంది. ఈ సారి కొత్తగా స్పౌజ్ కేటగిరీలో 10,578 మందికి నెలకు రూ.4 వేల చొప్పున పింఛన్లు మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకోలేని అర్హులకు ఇప్పుడు అవకాశం కల్పించారు. ఈ నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా కింద 63.50 లక్షల మందికి రూ.2,745.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. మధ్యాహ్నం ఒంటిగంటకు ఏపీ వ్యాప్తంగా 88.67 శాతం పింఛన్లను అందజేశారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 93.25 శాతం అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 77.76 శాతం పంపిణీ చేశారు.



## ఢిల్లీ నుంచి నేరుగా దత్తికి సీఎం


పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్ల పంపిణీ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా గజపతి నియోజకవర్గం దత్తి గ్రామానికి వెళ్లారు. ఢిల్లీ పర్యటన ముగించుకున్న ఆయన నేరుగా విశాఖపట్నం వెళ్లారు. అక్కడ ఒక రోజు ముందే వచ్చిన దసరా నుంచి వెంటనే దత్తి గ్రామానికి వెళ్లారు. అనంతరం గ్రామంలోని కొందరు లబ్ధిదారులకు సీఎం స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం దత్తి గ్రామంలో స్థానికు లతో ఆయన మాట్లాడారు. తర్వాత ప్రజావేదిక వద్దకు చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# రేపు బెజవాడలో దసరా కార్నివాల్

**విజయవాడ ఉత్సవ్ గిన్నిస్ రికార్డు ప్రయత్నం**

**దసరా వేషధారణలో 3000 మంది కళాకారుల ప్రదర్శన**

**హాజరు కానున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్**



దసరా ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ లో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. దసరా వేషధారణలో 3000 మంది కళాకారుల కార్నివాల్ నిర్వహించనున్నారు. దసరా పండగ సందర్భంగా రేపు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు విజయవాడ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమయ్యే ఈ కార్నివాల్ బెంజి సర్కిల్ వరకు సాగనుంది. నాసిక్ డోలు, కాళికా వేషాలు, పోతురాజులు, లంబాడి సాం ప్రదాయ నృత్యం, గుస్సాడి, కేరళ డ్రమ్స్, కర్ర సాము, తీన్మార్, సన్నాయి మేళం, కథాకళి, స్టిక్ వాకర్స్, పగటి వేషాలు, వీరనాట్యం, గరగ రలు, కొమ్ముకోయ, దింసా, తప్పిటగుళ్ళు, వీరా గాసలు, బేబీ నాట్యం, చెక్కభజనలు, పులివే షాలు, కోలాటం, గారడి, యక్ష కళలు, బేతాళ సెట్టు, అఘోరాలు, గొరిల్లా డాన్స్ లు, డప్పు వాయిద్యాలు వంటి దసరా వేషధారణలో 3000 మంది కళాకారులు పాల్గొంటారు. అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రజలను మంత్రము గ్ధులను చేయనున్నారు. కార్నివాల్లో ప్రధాన ఆకర్షణగా ప్రత్యేకంగా రూపొందించిన రథంపై అమ్మవారి ఊరేగింపు జరగనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకాను న్నారు. ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు ప్రయత్నం చేయనున్నారు.



# అన్నదాతలకు దసరా కానుక

***14 పంటలకు ఎంఎస్పీ పెంపు***

***'ఉజ్వల' గ్యాస్ సబ్సిడీకి రూ.12,600 కోట్లు***


**పండుగ పూట కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో 14 పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ధరల పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గోధుమ పంటకు రూ.160, బార్లీకి రూ.170, కాయధాన్యాలకు రూ.300, ఆవాల పంటకు రూ.250, సన్ఫ్లవర్కు రూ.300 పెంచింది. అలాగే పప్పు దినుసుల కోసం ఆత్మనిర్భర్ భారత్ కింద రూ.11,440 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) కింద ఎల్పీజీ సబ్సిడీకి 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.12,060 కోట్లు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ఎల్పీజీ అండర్- రికవరీలకు పరిహారం కింద రూ.30 వేల కోట్లు కేటాయించి, గ్యాస్ సరఫరాను నిరంతరం చేయాలని నిర్ణయించింది. ఇవాళ ఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం జరిగింది.

# పరిశోధనలను విస్మరించలేము



భారతదేశ రక్షణరంగంలో పరిశోధన, అభివృద్ధిని బలోపేతం చేయడానికి ఒక వినూత్న పర్యావరణ వ్యవస్థను పెంపొందించనున్నట్లు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత బాగా పెరిగిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఇది మనకు ఆందోళన కలిగించే విషయమన్నారు. కొత్తగా వస్తున్న సాంకేతికతలు ఏళ్లతరబడి పరిశోధన, అభివృద్ధి ఆధారంగా రూపొందించినవన్నారు. దీన్ని మనం కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారిపోతున్నాయని, భద్రతా అవసరాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. అందుకే రక్షణ బడ్జెట్ కూడా ఏటా పెరుగుతుందని తెలిపారు. బడ్జెట్ పెరుగుదలతో దాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన బాధ్యత రెట్టింపు అయ్యిందన్నారు. ఈ సందర్భంగా సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మన సాంకేతికత వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిధులు పెంచుతున్నట్లు తెలిపారు.




# ఉత్తర కోస్తాకు అతి భారీ వర్ష సూచన

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహిస్తాం

రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.




# మెడల్స్ ఎత్తుకెళ్లిన నఖ్వీ మెడలు వంచిన బీసీసీఐ..

ఆసియా టైటిల్‌ను గెలిచినా ట్రోఫీతోపాటు మెడల్స్.. ఇంకా టీమ్ఇండియా చేతికి రాలేదు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఏసీసీ చీఫ్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా వాటిని తీసుకొనేందుకు భారత క్రికెటర్లు నిరాకరించారు.



# గంజాయి మత్తు దించుతాం

**రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రయత్నాలు**

సంక్షేమంలో టాప్.. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం

దీపావళికి ముందే 3 లక్షల గృహ ప్రవేశాలు

ఉద్యోగులు బాగా పనిచేయకుంటే ప్రజల ముందు నిలబెడతా

ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక

విజయనగరం జిల్లా దత్తిలో 'పేదల సేవలో'కు హాజరు

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత మంత్రి డోల

**ఒంగోలు ప్రజలకి చేరువ ప్రతినిధి**

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమాత్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ' స్వచ్ఛతాహి సేవా - 2025 ' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పరిశుద్య కార్మికులకు బుధవారం ఒంగోలు పాత జడ్పీ సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ' సఫాయి మిత్ర సురక్ష సివిర్ - ప్రత్యేక మెగా వైద్య శిబిరము ' ను జిల్లా కలెక్టర్ .పి. రాజాబాబు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెడుతున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ క్రమంలో ముందుగా ప్రకాశం జిల్లాలో ప్రతినెలా నాలుగో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులను ఆయా పంచాయతీల కార్యదర్శులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రస్తుతం మునిసిపాలిటీలలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులతో సమానంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పి.పి.ఈ. కిట్లను సక్రమంగావినియోగించుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఆత్మస్థైర్యంతో, ఆత్మ గౌరవంతో జీవించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోగాల బారిన పడకుండా పరిసరాలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులే ప్రజలకు దేవుళ్ళు అని ఆయన వ్యాఖ్యానించారు. సేవల నిమిత్తం ఆసుపత్రికైనా, ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా వెళ్లి గుర్తింపు కార్డు చూపిస్తే విఐపి లకు ఇచ్చే గౌరవాన్ని పారిశుధ్య కార్మికులకు కూడా ఇచ్చేలా ఆదేశాలు జారీ చేస్తానని కలెక్టర్ ప్రకటించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రకాశం జిల్లా నంబర్ వన్ స్థానంలో



ఉండేలా కార్మికులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా ప్రభుత్వం చూస్తున్నట్లు చెప్పారు. కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం సమకూర్చిన పి.పి.ఈ. కిట్లను సక్రమంగావినియోగించుకోవాలని సూచించారు. డిపిఓ.ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రిమ్స్, కిమ్స్, శ్రీరామ్, ఆస్టర్ రమేష్, ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వైద్యులతో ఈ శిబిరంలో పారిశుధ్య కార్మికులకు పరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా క్లాప్ మిత్రలు 1820 మంది, పారిశుధ్య కార్మికులు 1215 మంది ఉన్నట్లు తెలిపారు. వీరందరికీ కొబ్బరి నూనె, సబ్బులు, మాస్కులు, యూనిఫారాలు, యాప్రాన్లు, చెప్పులు, హ్యాండ్ గ్లోవ్స్ ఇస్తున్నట్లు వివరించారు. వీరికి ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు పి.పి.ఈ. కిట్లు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకరరావు, డీ.ఎం.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రానైట్ పరిశ్రమల బంద్!

**చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి**

గ్రానైట్ పరిశ్రమలకు సంబంధించి ఎండీ ఎల్ కోసం భూగర్భ గనులశాఖ అమలు చేస్తున్న స్లాబ్ విధానంలో వసూలు చేస్తున్న మొత్తాలను అక్టోబరు 1 నుంచి పెంచ దంపై యజమానులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని చీమకుర్తి, సంతనూతల పాడు, పొదిలి, ఒంగోలు ప్రాంతాల్లోని గ్రానైట్ పరిశ్రమల్లో బుధవారం కార్యకలాపాలను నిలి పేయాలని నిర్ణయించుకున్నారు. రామతీర్థం గ్రానైట్ వృత్తి శిక్షణ కేంద్రంలో మంగళవారం యర్రగుంట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన పరిశ్ర మల యజమానుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న గ్రానైట్ పరిశ్రమల యజమానులుగ్రానైట్ సీనరేజ్ వసూళ్లను అక్టోబరు నుంచి ప్రైవేటు సంస్థకు



అప్పగించనున్న నేపథ్యంలో కొద్ది రోజుల కిందట యజమా నులు సమావేశమై పలు అంశాలపై చర్చించిన విషయం తెలి సిందే. గ్రానైట్ పరిశ్రమల ఎండీఎల్ కొనుగోలుకు సంబంధించి స్లాబ్ విధానంలో ఇప్పటివరకు ఒక్కో బ్లేడుకు రూ.27 వేలచొప్పున వసూలు చేస్తున్నారని, అక్టోబరు 1 నుంచి రూ.35 వేలకు పెంచారని, జీఎస్టీతో కలుపుకొంటే రూ.40 వేలు దాటుతోందని వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారం కానుండడంతో క్వారీల నుంచి ముడిరాళ్లను పరి శ్రమలకు తరలించరాదని, స్లాబ్ విధానంలో ఎండీఎల్ కోసం భూగర్భ గనుల శాఖకు చెల్లి స్తున్న మొత్తాలను అన్ని పరిశ్రమలు నిలిపేయాలని నిర్ణయించారు. సమావేశంలో చీమ కుర్తి, కంభంపాడు, బూదవాడ, ఏలూరు రోడ్డు గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య, మస్తాన్రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, శ్రీధర్ బాబు, శేఖర్ రెడ్డి, సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, 600 మందికి పైగా యజమానులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన వాలీబాల్ శిక్షణ శిబిరం

**సింగరాయకొండ: ప్రజలకు చేరువ ప్రతినిధి**

క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జూనియర్ వాలీబాల్ జాతీయ కోచ్ రమణారావు పిలుపు ఇచ్చారు. జూనియర్ వాలీబాల్ క్రీడాకారుల పది రోజుల శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ శిబిరం ముగింపు కార్యక్రమానికి పాకల గ్రామ పంచాయతీ సర్పంచ్ సైకం చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాకల ఉన్నత పాఠశాల అంటేనే క్రీడా రంగంలో ప్రత్యేక స్థానం ఉందని దాన్ని కాపాడడం లో క్రీడా కారులు ముందుండాలన్నారు. తీర ప్రాంతంలో ప్రత్యేకించి జూనియర్ వాలీబాల్ క్రీడా కారుల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం గ్రామ క్రీడాకారులకు వచ్చిన గుర్తింపు అన్నారు. జూనియర్ వాలీబాల్ జాతీయ కోచ్ రమణారావు మాట్లాడుతూ జూనియర్ స్థాయి నుండి విద్యార్థులు యువకుల లో ఉండే వాలీ బాల్ క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి జిల్లా రాష్ట్ర స్థాయి క్రాదాకారుల ఎంపిక లో చోటు పొందేందుకు ప్రోత్సాహంగా క్రీడా శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ప్లస్ టు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వడ్లమూడి కోటేశ్వర రావు, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా



నాయకుడు ధనుంజయ రావు, నారసింహా రావు, బత్తుల రాజగోపాల రెడ్డి, పాకల గ్రామ వాలీ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# 89.11 శాతం పెన్షన్ పంపిణీ

**- మండల ప్రత్యేక అధికారిని వరలక్ష్మి**

**పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారిణి డి.వరలక్ష్మి, సూపరింటెండింగ్ ఇంజినీరింగ్ ఇరిగేషన్ సర్కిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యెంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపినీ కార్యక్రమములో ఇప్పటి వరకు పొన్నలూరు మండలం లో మొదటి రోజు ఇప్పటి వరకు 89.11%... 6079 పెన్షన్ లబ్ధిదారులకు కాను 5417 లబ్ధిదారుణకి పంపిణీ చేయటం జరిగిందని, సచివాలయం సిబ్బంధి పింఛన్ లబ్ధిదారు ఇంటికి వెళ్లి గౌరవప్రధముగా పంపిణి చేస్తున్నారనీ, ప్రతి ఒక్క లబ్దిదారునకి ప్రభుత్వం పంపిన సందేశం వినిపిస్తున్నారని తెలిపారు. సాయంత్రము పోలం పనిలకి వెళ్లి వచ్చిన వారి కి పెన్షన్ పంపినీ చేసి 97% పూర్తి చేయమని చూచించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో డా పి సుజాత , ఏఎంసి చైర్మన్ కర్ణ తిరుపతమ్మ , మండల పార్టీ అధ్యక్షులు అనుమాలు సాంబయ్య , మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి పంచాయతీ కార్యదర్శి బి. రమణమ్మ సచివాలయం సిబ్బంధి పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

**కనిగిరి : ప్రజలకు చేరువ**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పెన్షన్ కార్యక్రమం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పట్టణంలోని కొత్తూరు ఏడవ వార్డు నందు, టిడిపి నేతలు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకి అందుతున్నాయని ఆయన అన్నారు.



# రైతులంతా ఈ పంట నమోదు చేయించుకోవాలి

**- వ్యవసాయ అధికారి వెంకటేష్**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**



మండలంలోని మర్రిపూడి గ్రామ లో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులంతా ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులు వేసిన పంట పొలాలన్నీ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ పంట నమోదు వలన రైతులకు మద్దతు ధర, నష్టపరిహారం, ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ రాయితీ తదితర పథకాల అమలుకి పంట నమోదు తప్పనిసరి అని రైతులకు తెలియజేశారు. అలాగే 2025-26 రబి సీజన్లో నల్ల బర్లీ సాగు నిషేధం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు చిరంజీవి ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు, వైసీపీ నేతలకు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు : రాష్ట్ర ఆర్టిఐ వింగ్ సెక్రెటరీ పిల్లి తిరుపతిరెడ్డి

**పొన్నలూరు : ప్రజలకి చేరువ ప్రతినిధి**



కొండేపి నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు వైసీపీ నేతలకు రాష్ట్ర ఆర్టిఐ వింగ్ సెక్రెటరీ పిల్లి తిరుపతిరెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని, అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గం ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బుధవారం వైఎస్సార్‌సీపీరాష్ట్ర ఆర్టిఐ వింగ్ సెక్రెటరీ పిల్లి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు..

# మండల ప్రజలకు, టిడిపి నేతలకు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు : సర్పంచ్ చిన్న మస్తాన్

**పొన్నలూరు : ప్రజలకి చేరువ ప్రతినిధి**



పొన్నలూరు మండల, కే అగ్రహారం గ్రామ ప్రజలకు కార్యకర్తలకు, టిడిపి మండల నేతలకు దసరా శుభాకాంక్షలు సర్పంచ్ చిన్న మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని, అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పొన్నలూరు ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బుధవారం కే అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# డిపో లో డిజిటల్ పేమెంట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కనిగిరి : ప్రజలకు చేరువ**

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి ఆధ్వర్యంలో నడపబడుచున్న పెట్రోల్ బంక్ లో డిజిటల్ పేమెంట్స్ సదుపాయాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందుతాయని, నాణ్యమైన సేవలతో పాటు సులభమైన చెల్లింపులు కూడా సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం డిపో అభివృద్ధికి ప్రణాళికలో సిద్ధం చేస్తున్నామని అన్నారు. డిపో అధికారులతో శస్త్రీ శక్తి పథకం గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల ద్వారా నగదు రహిత లావాదేవీలు పెరుగుతాయని, ప్రజలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. అనంతరం వయోవృద్ధులకు దివ్యాంగులకు ఏర్పాటుచేసిన వీల్ చైర్స్ ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టి డి పి నాయకులు, కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు, ఆర్.టి.సి అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహిషాశుర మర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు





**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలోని దత్త పీఠంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం నవరాత్రి ఉత్సవాల 10వ రోజు కావడంతో భక్తులకు మహిషాశుర మర్దిని దేవిగా శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, ఉదయం ఆర్నూరి తిరుపతయ్య లక్ష్మీ దంపతుల చేత పుష్పార్చన జరగగా, సాయంత్రం కర్నాటి భాస్కర్ రెడ్డి లక్ష్మీ శ్రీచక్ర కుంకుమార్చన, నవదుర్గల పూజ, లక్ష్మీ గణపతి హోమం, రుద్రహోమం నిర్వహించారు. దత్త పీఠం ప్రతిరోజు ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, మేళతాళాలు మరియు భక్తి సాంస్కృతిక కార్యక్రమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించబడుతోందని నిర్వాహకులు సాగర్ దత్త తెలిపారు. ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు.

# జైతవరంలో జీఎస్టీ పై అవగాహన సదస్సు




**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జైతవరం గ్రామంలో జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా పశువైద్యాధికారి గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తీసివేసిందని ప్రజలకు నిత్యవసర సరుకులు అవసరమైన వస్తువులు కొనుక్కునేటప్పుడు జీఎస్టీని ఒక అవసరం లేదన్నారు. జైతవరం గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి అధ్యక్షతన గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ ఉత్పత్తిలు, పశువులకు సంబంధించిన మందులు విషయంలో కూడా జీఎస్టీ తగ్గిందని అన్నారు. ఎంపీటీసీ. పి. ముత్యాల నాయుడు, ఉప సర్పంచ్ ఈ .చైతన్య గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పశు సంవర్ధకశాఖ సహాయకులు మోర్తా శ్రీనివాసరావు ,హార్టికల్చర్ అసిస్టెంట్ వరుణ్ సచివాలయ సిబ్బంది గ్రామంలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ బంకు వద్ద డిజిటల్ పేమెంట్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్పీసీఎల్ ఆయిల్ బంక్ లో డిజిటల్ పేమెంట్స్ ను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ప్రారంభించిన ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ముప్పాళ్ళ గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు అందిన సంవత్సరం మేరకు పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5400 రూపాయిలు సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రమాదాలు నివారణకు అవగాహన సదస్సులు

**– డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**




వాహన ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సిఐ ఖాజావలి అన్నారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని,వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలనీ,హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు కొంతమేరకు వచ్చున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రమాదాలు జరిగిన అనంతరం బాధపడే కన్నా ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. చట్టాలను గౌరవిస్తూ పోలీసుల సలహాలు సూచనలు పాటిస్తే ప్రమాదాల భారి నుండి రక్షించుకోగలరని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

# నూతన జీఎస్టీ విధానం ఎంతో ఉపయోగకరం

**– మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి**



**పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జీఎస్టీ విధానం ద్వారా ప్రజలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగం కలుగుతుందని, జీఎస్టీ తగ్గుదల వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని మండల ప్రత్యేక అధికారిని. డి వరలక్ష్మీ మేడమ్ , యం.పి.డి.ఓ డా?పి.సుజాత తెలిపారు. పొన్నలూరు గ్రామ పంచాయతీలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని .వరలక్ష్మీ , యం.పి.డి.ఓ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వివరించారు.పొన్నలూరు గ్రామ పరిధిలోగల వివిధ షాపుల యజమానులకు జీఎస్టీ తగ్గుదల వలన కలిగే మార్పులను సూచిస్తూ ప్రత్యేక పట్టికలు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమములో పొన్నలూరు చెరువు ప్రెసిడెంట్ మండవ ప్రసాద్ గ,పంచాయతీ కార్యదర్శి ముప్పరాజు నారాయణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు, వైసీపీ నేతలకు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు

**– ఇంచార్జి దద్దాల**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు వైసీపీ నేతలకు నియోజకవర్గ ఇన్చార్జి దుద్దాల దసరా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గం ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బుధవారం కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు..

# లైసెన్స్ లేకుండా మతాబులు విక్రయిస్తే చర్యలు





**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ,కనిగిరి సీఐ షేక్ కాజావలి , కనిగిరి ఎస్సై టీ శ్రీరామ్ వారి సిబ్బందితో కలిసి కనిగిరి టౌన్ లో పలు ఫ్యాన్సీ స్టోర్లలో తనిఖీ చేసారు. రాబోవు దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా క్రాకర్స్, మందు గుండు సామాగ్రి లను విక్రయించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు, దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి : ప్రజలకి చేరువ ప్రతినిధి**



నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు, టిడిపి మండల నేతలకు దసరా శుభాకాంక్షలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు..

# 90% శాతం పెన్షన్ పంపిణీ : మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి




**కనిగిరి: ప్రజలకి చేరువ ప్రతినిధి**




పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యెంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపినీ కార్యక్రమములో ఇప్పటి వరకు పట్టణం లో మొదటి రోజు ఇప్పటి వరకు 90% పెన్షన్ లబ్ధిదారుణకి పంపిణీ చేయటం జరిగిందని, సచివాలయం సిబ్బంధి పింఛన్ లబ్ధిదారు ఇంటికి వెళ్లి గౌరవప్రధముగా పంపిణి చేస్తున్నారనీ, ప్రతి ఒక్క లబ్దిదారునకి ప్రభుత్వం పంపిన సందేశం వినిపిస్తున్నారని తెలిపారు. సాయంత్రము పనిలకి వెళ్లి వచ్చిన వారి కి పెన్షన్ పంపినీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు .


WWW.TELUGUADDA.C
బంధు మిత్రులకు
దసరా శుభాకాంక్షలు !